# కన్నుల పండుగగా శ్రీ విరాట్ విశ్వకర్మ
# యజ్ఞ మహెూత్సవం



వివరాలు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 19, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com



# శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై
# హైడ్రా కొరడా

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

చెరువులు, కుంటలు, నాళాల్లో ఎవరు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న గడ్డ ఆలయం వద్ద ఉన్న బూరుగుంట చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా చెరువు భూములను ఆక్రమించి అక్రమంగా గోడౌన్ నిర్మాణం చేపట్టారని హైడ్రా అధికారులకు ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేయడంతో దానిని పరిశీలించిన హైడ్రాధికారులు చెరువు భూములు ఆక్రమించి గోడౌన్ నిర్మాణం చేపటా ్టరని ధ్రువీకరిం చిన హైడ్రాధికారులు గురువారం హైడ్రా అధికారులు కొరడా జురిపిం చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య గోడౌన్ ను పూర్తిగా నీలమట్టం చేశారు.చెరువు భూములు ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన కచిని చర్యలు తప్పవు అన్నారు. నిర్మాణాలు చెపడితే కూల్చివేసి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హైడ్రా అధికారులు హెచ్చరించారు. చెరువులు, కుంటలు, నాళాలలో ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన నేరుగా హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించా రు.శంషా బాద్ లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల వద్ద ఆర్యవైశ్య సంఘానికి చెందిన నాయకులు

వివరాలు 4లో..



- బురుగుకుంట చెరువు ఎఫ్టీఎల్ లో కట్టిన గోడౌన్ ను భారీ పోలీసు బందోబస్తు కూల్చివేత
- శంషాబాద్ లో రోడ్డు ఆక్రమణలు తొలగించిన హైడ్రా అధికారులు
- చెరువులు, కుంటలు, నాళాల్లో ఎవరు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన కఠిన చర్యలు తప్పవు–హైడ్రా అధికారులు

# విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి
-డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి
బండ్లగూడ జాగిర్ లోని శ్రీ శారదధామం సరస్వతి విద్యాపీఠంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి

వివరాలు 4లో..



# ప్రజల బాధలు పట్టించుకోని
# కాంగ్రెస్ ప్రభుత్వం...

సికింద్రాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా నాలాల్లో మాత్రం ఎక్కడి పూడిక అక్కడే అన్నట్లు ఉందని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపణలు వ్యక్తం చేసారు. మినిష్టర్ రోడ్ లో భారీ వర్షంతో ముంపుకు గురైన కాచిబౌలి,జూలమ్మ టెంపుల్,నల్లగుట్ట ప్రాంతాలలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాలాల్లో ఎక్కడ చూసినా

3లో..



# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

**– జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మన్సూరాబాద్ డివిజన్ లోని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సేవ పక్వాడా – సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా బీజేపీవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం మరియు మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారితోపాటు రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని దాదాపు 80 నుండి 100 మందికి పైగా ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు ఒక గొప్ప సాంప్రదాయమని రక్తదానమే ప్రాణదానంగా ప్రతి యువకుడు ముందుకు వచ్చి సేవా దినోత్సవంలో జరపడం అత్యంత గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు బండారి భాస్కర్, బొల్లం యశ్పాల్ గౌడ్, కార్పొరేటర్లు కళ్ళెం నవజీవన్, మొద్దు లచ్చిరెడ్డి, రంగా నరసింహ గుప్తా, బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్, చింతల సురేందర్ యాదవ్ మరి డివిజన్ అధ్యక్షులు డివిజన్ కమిటీ సభ్యులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్లేష ప్రైవేట్ ఐటీఐ సర్టిఫికెట్ ల స్నాతకోత్సవం



**శామీర్ పేట్, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ లోని ఆశ్లేష ప్రైవేట్ ఐటీఐ కాలేజ్ లో గురువారం 2023–2025 బ్యాచ్ చెందిన విద్యార్థులకు సర్టిఫికేటు స్నాతకోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి తెలంగాణ మోడల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బీరం వెంకటరమణ హాజరు అయ్యారు. విద్యార్థులు ఈ సమాజంలో అతిచిన్న వయసులో స్థిరపడాలంటే పదవ తరగతి ఉత్తీర్ణులు కాగానే ఐ.టీ.ఐ చదివి మంచి ప్రావీణ్యత గడించి జీవితంలో స్థిరపడవచ్చునని విద్యార్థులకు తెలిపారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంటు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటితో చదువు ఆపకుండా స్కిల్స్ నేర్చుకుని పరిశ్రమలలో ప్రావీణ్యత పొంది జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులను అనుసరించుకుంటూ ముందుకు నడవాలని తెలిపారు. మంచి ప్రావీణ్యత పొంది ఐటీఐ సెక్టార్లో మరియు వివిధ పరిశ్రమలలో అప్రెంటిస్షిప్ కొరకు ప్రయత్నించి తప్పకుండా సంవత్సరం వృథాకాకుండా వారి వారి విధానాల ప్రకారంగా చేసుకోవాలని,తెలిపారు. ఆశ్లేష ఐటిఐ ప్రిన్సిపాల్ దామోదర్ మాట్లాడుతూ ఐటిఐ తో పాటు బ్రిడ్జి కోర్సు పూర్తి చేసి పాలిటెక్నిక్ లో ద్వితీయ సంవత్సరం అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

## ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ఆందోజుకు అభినందనలు





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)** విశ్వ సృష్టికర్త శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గల కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి విశ్వబ్రాహ్మణ భక్తులు భారీ సంఖ్యలో చేరుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞ కమిటీ సభ్యులు,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు ఆందోజు సత్యం చారి, పగిడోజు వెంకటాచారి,రవీంద్ర చారి, ఆందోజు శ్రీనివాస్ చారి, పర్వతం శ్రీనివాసచారి, రామాచారి, వేణుగోపాల చారి, నరసింహ చారి,యజ్ఞ కమిటీ సభ్యులు నా రోజు కొండల చారి,చెన్నోజు వెంకటేష్ చారి, బాణాల లింగాచారి ఆయనకు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సోదరులు ప్రతి సంవత్సరం విశ్వకర్మ భగవానుడు యజ్ఞ మహోత్సవాన్ని యజ్ఞ కమిటీ సభ్యులు,విశ్వబ్రాహ్మణ నాయకులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విశ్వబ్రాహ్మణ సోదరులందరూ ఇలా ఐక్యంగా ముందుకు వెళుతూ విశ్వబ్రాహ్మణ జాతి బలోపేతానికి కృషి చేయాలన్నారు. విశ్వకర్మ భగవానుడి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో సభికులను విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి విగ్రహం ముందు విశ్వబ్రాహ్మణ సోదరులు యజ్ఞ మహోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమే కాకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి,యజ్ఞ కమిటీ సభ్యులకు భక్తులు అభినందనలు తెలియజేశారు.

# మధుయాష్కీ గౌడ్ పరామర్శించిన మంత్రులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** స్వల్ప అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు బంజారా హిల్స్ లోని వారి నివాసంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి శాసన సభ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ మైనంపల్లి హనుమంత్ రావు ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్ మైనంపల్లి రోహిత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శరద వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత కళ్లు గీత పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితర ప్రముఖులు పరామర్శించారు.

# టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నక్క జంగయ్య గౌడ్, పుస్తకాలు స్పాన్సర్ చేసిన మున్సిపల్ అధ్యక్షులు అందె కార్ బాబులాల్,పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్క రాము ముదిరాజ్ , బోడ నరసింహ, గంగని నాగేష్, బోడ యాదయ్య, రాజు నాయక్, మరియు పాఠశాల ప్రిన్సిపల్ మరియు టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అమీర్ పేట్ లో వ్యాల్యూ జూన్ హై పవర్ మార్కెట్ షాపింగ్ వచ్చేసింది



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ అటు పటాన్చెరు, ఇటు నాచారం వాసుల్ని కనువిందు చేసిన తర్వాత ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డున అమీర్పేట్ వాసుల్ని (పిల్లర్ నంబర్ 1081) అద్భుతమైన షాపింగ్ అనుభూతితో అలరించబోతోంది. అవునండీ... నిజం! 75,000చ.అ.ల విస్తీర్ణంతో రూపకల్పన చేసిన వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ అన్ని కుటుంబాల వారికీ సరికొత్త ఏకైక షాపింగ్ గమ్యం అపురూపమైన విలువతో, వైవిధ్యంతో, ఇంతవరకు మీరు కనీవినీ ఎరుగని విస్తృతమైన స్థాయిలో అద్భుతాలు సృష్టించబోతోంది!అమీర్ పేట్ వాల్యూ జోన్ విశేషాలు ఇవిగో! 75,000 చ.అ.ల విస్తీర్ణంలో వినూత్న షాపింగ్ విస్మయం! 2,500 మెన్స్వేర్, వుమెన్స్వేర్ %ద% కిడ్స్వేర్ ఫ్యాషన్ స్టైల్స్ 6,500 గ్రాసరీలు %ద% హోమ్ నీడ్స్పై వాల్యూడీల్స్! 2,000 'బై 1 – గెట్ 1' ఆఫర్లు– అన్ని కేటగిరీలపై! 100 జాతీయ %ద% అంతర్జాతీయ బ్రాండ్లు ఒకే చోట.రాసున్న పండగలను దృష్టిలో ఉంచుకుని, అమీర్పేట్ వాల్యూ జోన్ అనేక ప్రత్యేకమైన ఆఫర్లు సమర్పిస్తోంది. ముఖ్యంగా దసరా నవరాత్రుల సందర్భంగా అన్ని ఫ్యాషన్లు, గ్రాసరీలు, హోమ్ వేర్, పర్వదినాల వస్తుసామగ్రిపై విశేషమైన ప్రత్యేక ఆఫర్లతో మీ ముందుకు వస్తోంది. వీటిలో పట్టుచీరలు, పండుగ వస్త్రాలు, పర్వదిన ఐహామతులు, అలంకరణ సామగ్రి, ఆకర్షణీయమైన డిజైనర్ కలక్షన్స్ ఇంకా ఎన్నో, ఎన్నెన్నో ఉన్నాయి. ఫ్యాషన్, కిరాణా, సాధారణ వస్తువులు, గృహఅవసరాలు అన్నింటినీ ఒకే చోటున అందించడం ద్వారా, వాల్యూ జోన్ ప్రతి సందర్శనను ఒక వేడుకలా మార్చుతుంది. ఇది కేవలం షాపింగ్ మాత్రమే కాకుండా, పూర్తి కుటుంబ విహారయాత్రగా అనిపిస్తుంది. కుటుంబంలోని అన్ని తరాల వారికి అత్యంత సులభంగా, స్నేహపూర్వకమైన షాపింగ్ అనుభూతిని పంచేందుకు కావలసిన అన్ని సదుపాయాలూ ఇందులో ఉన్నాయి. అందుబాటులో సువిశాలమైన కొనుగోలు కౌంటర్లు, అనేక సంఖ్యలో చెక్ అవుట్ కౌంటర్లు, పండగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ, కనులవిందు చేసే ఆకర్షణీయమైన విజువల్ డిస్ప్లేలు లాంటివి అమీర్పేట్ వాల్యూ జోన్ లో అడుగడుగునా షాపింగ్ ప్రియుల్ని అలరిస్తాయి. కుటుంబ సమేతంగా మరీ మరీ రప్పిస్తాయి. పొట్టి వెంకటేశ్వర్లు (వ్యవస్థాపకుడు %ద% అధ్యక్షుడు): "కుటుంబంలోని అన్ని తరాల వారినీ దృష్టిలో ఉంచుకుని సరిసాటి లేని విలువ, ఎంపిక, నాణ్యతలతో కూడిన గొప్ప షాపింగ్ అనుభూతిని హైదరాబాద్ నడిబొడ్డున అమీర్పేట్లో అందించడం మేము గర్వకారణంగా భావిస్తున్నాం. విజయవంతమైన తెలుగు చిత్రం లిటిల్ హార్ట్స్ తారలు మౌళి తనూజ్ ప్రశాంత్, శివాని నగరం అమీర్పేట్ వాల్యూ జోన్ శుభారంభం సందర్భంగా షాపింగ్ ప్రియుల్ని తమ అందచందాలతో స్వాగతం పలుకుతూ అలరించబోతున్నారు. అమీర్పేట్లో పాటు విశ్వనగరంలోని వివిధ ప్రాంతాలకు మా వాల్యూ జోన్ అతిత్వరలో విస్తరించబోతోందని, హైపర్ మార్కెట్ షాపింగ్కి సరికొత్త నిర్వచనం పలుకుతూ జంటనగరాల వాసులకు మరింత చేరువ కాబోతోందని సవినయంగా తెలియజేస్తున్నాం.

## నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జి సామ రంగారెడ్డి మరియు బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, డివిజన్ పార్టీ కార్యదర్శి గౌరీ శంకర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు చందు మరియు తదితరులు ఉన్నారు.

## సీమెన్స్ ఎనర్జీ కోసం ప్రత్యేక ఉత్పాదక కేంద్రం - ప్రారంభించిన ఆజాద్ ఇంజినీరింగ్ సీనియర్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ నగరంలోని తునికిబొల్లారంలో సీమెన్స్ ఎనర్జీ సంస్థ అవసరాల కోసం ఆజాద్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను సీమెన్స్ ఎనర్జీకి చెందిన సీనియర్ అధికారులతో ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ ఛైర్మన్, సీఈఓలు పీవీఎస్ రాజు, రాకేష్ చొప్దార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జీఎస్ సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియాస్ ష్మిడ్ట్, జీఎస్‌సీ కమోడిటీ మేనేజ్‌మెంట్ హెడ్ టిమ్ క్లెయిన్‌హెయర్, ఎస్ఈ టీఐ ఎస్‌టీజీ కంట్రీ బిజినెస్ సెగ్మెంట్ మేనేజర్ ముదిత్ జైన్, ఎస్ఈ టీఐ ఎస్‌టీజీ పి బ్రూనో ప్రొక్యూర్‌మెంట్ హెడ్ మార్టిన్ పొకొర్నీ, మాపా జీఎస్‌సీ గ్లోబల్ కమోడిటీ మేనేజర్ సాషా హాస్, టీఐ ఎస్‌టీజీ కమోడిటీ మేనేజర్ మారెక్ నొవొట్నీ, వడోదరలో ఎస్ఈ టీఐ ఎస్‌టీజీ ప్రొక్యూర్‌మెంట్ హెడ్ అమోల్ త్యాగి, జీఎస్‌సీ రీజనల్ కమోడిటీ మేనేజర్ అభయ్‌సింగ్ రౌత్, రీజనల్ సప్లయర్ క్వాలిటీ ఇంజినీర్ ఉత్తమ్ షిండే పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** క్రీడలు ఐక్యత, స్నేహభావాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.గురువారం సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఆలిండియా జ్యువెలరీ హ్యాండ్ మేడ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఫుట్ బాల్,క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ముందుగా క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే క్రీడాపోటీల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న బెంగాలీ సమాజ్ ప్రజలు అంతా ఒకచోట కలుసుకోవడం చాలా సంతోషకరం అని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలను క్రీడాకారులు వేదికగా చేసుకొని తమ ప్రతిభను చాటాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,రాంగోపాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,నాయకులు మహేష్ యాదవ్,చంద్ర ప్రకాష్,మహేందర్,నిర్వాహకులు అబుల్,సమీర్,తాహెర్,మైదుల్ పాల్గొన్నారు.

# ప్రజల బాధలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం...

### -అధికారుల నిర్లక్ష్యకారణంగా ఇబ్బందుల్లో ప్రజలు..





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా నాలాల్లో మాత్రం ఎక్కడి పూడిక అక్కడే అన్నట్లు ఉందని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపణలు వ్యక్తం చేసారు.మినిష్టర్ రోడ్ లో భారీ వర్షంతో ముంపుకు గురైన కాచిబౌలి,జూలమ్మ టెంపుల్,నల్లగుట్ట ప్రాంతాలలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాలాల్లో ఎక్కడ చూసినా పూడిక తొలగించిన ఆనవాళ్లు కనిపించడం లేదన్నారు.అధికారుల నిర్లక్ష్యం,ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని ఆయన మండిపడ్డారు.మున్సిపల్ శాఖ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉన్నందున నాలాల్లో పూడిక తొలగింపు విషయంలో పూర్తిస్థాయి సమీక్ష జరిపాలని డిమాండ్ చేశారు.పూడిక తొలగింపుకు సంబంధించి ఇచ్చిన మంజూరు,జరిగిన పనుల తీరుపై క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించుకుంటే వాస్తవాలు వెల్లడి అవుతాయని ఆయన పేర్కొన్నారు.వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేయడం కాదని,ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు.

**అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందుల్లో ప్రజలు.**

భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ హైడ్రా,జిహెచ్ఎంసి అధికారులు అవసరమైన జాగ్రత్తలు చేపట్టని కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో రాంగోపాల్ పేట డివిజన్ లోని మినిష్టర్ రోడ్ లో గల కాచిబౌలి,నల్లగుట్ట,జూలమ్మ దేవాలయం తదితర ప్రాంతాలు ముంపుకు గురై ఇండ్లలోకి నీరు చేరింది.గురువారం ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించి బాధితులను పరామర్శించి అండగా ఉండి ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.ఇంకా పలు ఇండ్లలో వం-షపు నీరు ఉందని,రోడ్లు బురదమయంగా ఉన్నాయి.ఈ సందర్భంగా రాత్రంతా తాము జాగారం చేశామని ఆయా ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే కు విన్నవించారు.కాచిబౌలి లోని నాలాను పరిశీలించగా అందులో ఉన్న వ్యర్థాలను చూసి ఎందుకు పూడిక తొలగించలేదని అధికారులను ప్రశ్నించారు.పూర్తిస్థాయిలో పూడిక తొలగించకపోవడం వలనే వరద నీరు సక్రమంగా వెళ్లక సమీపంలో ఉన్న ఇండ్లలోకి,కాలనీలలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.వెంటనే నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలని,నాలాకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా నాలాకు సమీపంలో చెత్త కుప్పలు కనిపించగా,తరలించే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని శానిటేషన్ అధికారిని ప్రశ్నించారు.వర్షాకాలంలో చెత్తను తొలగించకుండా ఉంచితే ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,డిసి డాకు నాయక్,ఈఈ సుబ్రహ్మణ్యం,డిఈ మహేష్,శానిటేషన్ డిఈ వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,నాయకులు కిషోర్,ఆంజనేయులు,మహేష్ యాదవ్,మహేందర్,అరుణ్ భట్,గణేష్,చంద్ర ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ వాల్పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఈనెల 26వ తేదీన మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు లోని శుభం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహాసభల వాల్పోస్టర్ను జర్నలిస్టు నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారం కొరకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. జర్నలిస్టులో అంటేనే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పత్రికల్లో రాసి తెలియజేస్తూ ప్రజాప్రతినిధులను చైతన్యం చేస్తూ ఉంటారన్నారు. వారి సమస్యల పరిష్కారం కొరకు వారు నిర్వహిస్తున్న జిల్లా మహాసభలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షుడు అలమనేటి గోపాల్,ప్రధాన కార్యదర్శి ఇలిటం బుచ్చన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ అధ్యక్షులు కళాల్ సుదర్శన్ గౌడ్,మెతుకు శ్రీనివాస్,డివిజన్ సలహాదారు కోళ్ల యాదయ్య,పెళ్లిమడుగు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఎర్పాటు కోసం శంకుస్థాపన

### - ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నిన్న జరిగినటువంటి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన నేపథ్యంలో ఈ రోజు ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మళ్ళీ సంఘటన స్థలానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ధ్వంసం చేసిన వారిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేయడం జరిగింది అని అన్నారు. అలాగే దళిత సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నూతన విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ రోజు సుధీర్ రెడ్డి అట్టి స్థలంలో నూతన విగ్రహాల ఎర్పాటు కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. నా యొక్క సంపూర్ణ మద్దతు ఎప్పుడు మీకు ఉంటుంది అని హామీ ఇచ్చారు. అలాగే మళ్ళీ మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్క మహనీయులు విగ్రహాల వద్ద తప్పనిసరిగా సీ. సీ. కెమెరాలు ఎర్పాటు చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,మాజీ అధ్యక్షులు తిలక్ రావు,దళిత సంఘాల నాయకులు పార్శపు శ్రీధర్,వెంకట్ రమణ,రాంబాబు,దేవరాజ్,వెంకటేశ్,వెంకటేశ్వరరావు,శ్రీనివాస్,నర్సింగ్ రావు,గోపినాద్,ఆనంద్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో అక్రమ నిర్మాణాలపై...

# హైడ్రా అధికారులు కొరడా

- బురుగుకుంట చెరువు ఎఫ్టీఎల్ లో కట్టిన గోడౌన్ ను భారీ పోలీసు బందోబస్తు కూల్చివేత
- శంషాబాద్ లో రోడ్డు ఆక్రమణలు తొలగించిన హైడ్రా అధికారులు
- చెరువులు, కుంటలు, నాళాల్లో ఎవరు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన కఠిన చర్యలు తప్పవు-హైడ్రా అధికారులు







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** చెరువులు, కుంటలు, నాళాల్లో ఎవరు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న గడ్డ ఆలయం వద్ద ఉన్న బూరుగుంట చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా చెరువు భూములను ఆక్రమించి అక్రమంగా గోడౌన్ నిర్మాణం చేపట్టారని హైడ్రా అధికారులకు ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేయడంతో దానిని పరిశీలించిన హైడ్రాధికారులు చెరువు భూములు ఆక్రమించి గోడౌన్ నిర్మాణం చేపట్టారని ధ్రువీకరించిన హైడ్రాధికారులు గురువారం హైడ్రా అధికారులు కొరడా జురిపించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య గోడౌన్ ను పూర్తిగా నీలమట్టం చేశారు. చెరువు భూములు ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన కచిని చర్యలు తప్పవు అన్నారు. నిర్మాణాలు చెపడితే కూల్చివేసి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హైడ్రా అధికారులు హెచ్చరించారు. చెరువులు, కుంటలు, నాళాలలో ఎవరు ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టిన నేరుగా హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. శంషాబాద్ లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల వద్ద ఆర్యవైశ్య సంఘానికి చెందిన నాయకులు రోడ్డును ఆక్రమించి ఫ్రీ కాస్ట్ వేసారని ఫిర్యాదు చేయడంతో హైడ్రాధికారులు రోడ్ ఆక్రమణలను జెసిబి తో కూల్చివేసి తొలగించారు.

# విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి

-డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి

బండ్లగూడ జాగిర్ లోని శ్రీ శారదధామం సరస్వతి విద్యాపీఠంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని డిఆర్డీఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారద ధామం సరస్వతి విద్యా పీఠంలో మూడు రాష్ట్రాల దక్షిణ మధ్య క్షేత్ర శిశుమందిరాల సైన్స్ పేర్ ను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి. ఈ సైన్స్ పేర్ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులు సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొని వైజ్ఞానిక నమోనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్లో జరుగుతున్న విజ్ఞాన మేల సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం నాకెంతో సంతోషం కలిగించింది అన్నారు. శిశు మందిరాలలో విలువలతో కూడిన విద్యతో పాటు సంస్కారం, కుటుంబ వ్యవస్థ, క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు బోధిస్తారన్నారు. విద్యార్థులు చక్కటి అన్వేషకులు నిర్మాణం చేసుకోవాలని, ఆలోచనలే అన్వేషణకు దారి తీస్తాయని అన్నారు. అందుకొరకు నిరంతరం ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత వర్తమానంలో ఉన్న సాంకేతికతను టెక్నాలజీని జోడించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం అన్ని టెక్నాలజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచం మొత్తంలో మనం ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నాం కాబట్టి మనం కూడా ప్రస్తుతం జరుగుతున్న విషయాలను తెలుసుకుంటూ నూతనత్వాన్ని అన్వేషించాలన్నారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షుడు చామర్తి ఉమామహేశ్వరరావు, తక్షణ మధ్య ప్రశిక్షణ ప్రముఖ రావుల సూర్యనారాయణ, ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రాంత కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ నవరాత్రి ఉత్సవం 40 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రాధాన్యతగా తెలంగాణ రాష్ట్రంలో జరుపుకోవడం మన ఆనవాయితీ అని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్, కార్యదర్శి పి త్రిమూర్తులు, ఖజాంచి, శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ సత్యవాణి, ట్రాస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి, రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21న ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

### విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో సెప్టెంబర్ 21న జరిగే ఎంగిలిపూల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించబోతున్నామని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మను విజయవంతం చేయాలని ఫతేనగర్ డివిజన్ సంబంధించిన సోదరీ మణులతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం భగత్ సింగ్ పార్కు లో సమావేశాన్ని నిర్వహించారు. 21 న అందరూ ప్రతి ఏడాదిలాగా పాల్గొని బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ సంబంధించిన మహిళా సోదరీమణులు పాల్గొన్నారు

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థిగా దేదీప్య

### హర్షం వ్యక్తం చేసిన కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్ పల్లి డివిజన్ లోని దీనబంధు కాలనీలో గల కాకతీయ హై స్కూల్ నుండి పదవతరగతి అభ్యసిస్తున్న డి. దేదీప్య ను ఉత్తమ విద్యార్థినిగా నిర్ణయించి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచి పేరు తేవాలంటూ ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని అమ్మ ( నాగమణి ) మాట్లాడుతూ వారి కుమార్తె దేదీప్య కు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. ఎస్. యెన్. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు రంజిత్ రెడ్డి

# గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సత్తూర్ శిరీష



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తూర్ శిరీష ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తూర్ శిరీష మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ, ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆమె మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు, గాయత్రి, శ్రీనివాస్ గౌడ్, పద్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలు కనిపెట్టింది విరాట్ విశ్వకర్మ

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** నాగరికతలో భాగంగా కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలను కనిపెట్టింది విశ్వకర్మ అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ లో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిముట్లు సృష్టించిన మహనీయుడు విశ్వకర్మ అని, వారి జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, తుకారాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు

### - హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ నుండి ప్రగతి నగర్ వెళ్లే మెయిన్ రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు, కాలనీ వాసుల సమాచారం మేరకు ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ పోల్స్, ఎండిపోయిన చెట్లు వల్ల ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అదేవిధంగా ప్రజలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, డివిజన్ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏ ఎస్ ఐ ప్రభాకర్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### అర్హులకు రూ. 1,47,500 వేల ముఖ్యమంత్రి సహాయనిది అందచేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** పేద ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ కి చెందిన షేక్ తోఫిక్ కి భార్య బేబీ ఆఫ్ జాస్మిన్ రూ. 60,000 వేలు, కెపిహెచ్బి డివిజన్ కి చెందిన జంకడం నవీన్ కుమార్ డిఎన్ఏ టీవీ తండ్రి జె నర్సింగరావు రూ. 60,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన కొలిపార శ్రీనివాస కిషోర్ తండ్రి కె వెంకటేశ్వర్లు 27,500 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,47,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాబ్, బాకీ, నర్సింగ్ రావు, మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్ పెద్దమ్మ ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకు కట్ చేసి గంధం రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడం ద్వారా పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ 1 లో విద్యుత్ ఉన్నతాధికారుల పర్యటన

### -బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు వినతి మేరకు అవసరమయిన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### - హామీ ఇచ్చిన డిఈ జనప్రియ, ఏడిఈ ప్రసాద్ ఆల్విన్ కాలనీ సెక్షన్ ఏఈ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కూకట్ డివిజన్ లో గల ప్రగతి నగర్ 1 లో గల విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఇళ్లను అనుకొని ఉండటం తో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల షాక్ సర్క్యూట్ వస్తున్నాయని ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు డీఈ ప్రియ, ఏడిఇ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు గురువారం బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు తో కలిసి బస్తీలో పర్యటించారు. సమస్యల పై స్పందించిన అధికారులు త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే పరిష్కరించ్చే విధంగా చర్యలు తీసుకుంటామని బస్తీ వసులకు హామీ ఇచ్చారు. బస్తీ లో చేపడుతున్న నిర్మాణాలను విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండేటట్టు జాగ్రత్తలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ పీరు నాయక్, లైన్మెన్ తులసిరాం, ప్రగతి నగర్ జెనరల్ సెక్రటరీ రఘు గౌడ్, క్యాషియర్ శంకర రావు, శ్రీరాములు వెంకటేష్, వాణి, అనిత, రాజేందర్ నాయక్, శివ, బాలరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్తు శాఖ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

## - టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్
## సమస్యలకు విద్యుత్ పరిష్కారం కోసం ప్రజల ముందుకు బస్తీ బాట



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల ముందుకు బస్తి బాట కార్యక్రమం ద్వారా వస్తున్నామని టిజిఎస్పిడిసిఎల్ సిఎండి ముషారప్ ఫారుకి అన్నారు. గురువారం విద్యుత్ శాఖ అధికారులు సమస్యలు తెలుసుకోవటానికి చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్లోని శివరాంపల్లి సెక్షన్ , రాజేంద్రనగర్ సెక్షన్ లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సమస్యలను పరిష్కరించుట కొరకు ఈ బస్తీబాట కార్యక్రమాన్ని ప్రతి వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. శివరాంపల్లి గ్రామంలో పర్యటిస్తూ తక్కువ ఎత్తులో ఉన్నటువంటి ఎల్టి లైన్లను ఏబి కేబుల్, 11కెవి 33కెవి లైన్లను భూగర్భ కేబుల్ తో మార్చడానికి కావలసిన ఎస్టిమేషన్లను వెంటనే తయారుచేసి సాంకేతిక అనుమతులను పొంది పనులను ప్రారంభించవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు విద్యుత్ ఇంజనీర్లు , సిబ్బందిని అన్నివేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్తును అందించేలా కష్టపడి పని చేయాలని సూచించారు. అదేవిధంగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ హైకోర్టు భవన స్థలంలోని విద్యుత్ లైన్ల తొలగింపు పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ నరసింహులు , రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ డిఎస్ మోహన్ , రాజేంద్రనగర్ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు , రాజేంద్రనగర్ సబ్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ , రాజేంద్రనగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ , శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్‌పై మలబార్ మరియు డబ్ల్యూహెచ్ఓ ఒప్పందం



**సోమాజిగూడ, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)** : నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి మలబార్ గ్రూప్ డబ్ల్యూహెచ్ఓ ఇండియా ఎంఓయుపై సంతకం చేసిందని మలబార్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతకు నిరంతర నిబద్ధతలో భాగంగా, మలబార్ గ్రూప్, డబ్ల్యూహెచ్ఓ ఇండియా సహకారంతో నర్చరింగ్ బిగినింగ్స్ అనే కొత్త సిఎస్ఆర్ చొరవను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇస్తూనే, వెనుకబడిన పట్టణ వర్గాల తల్లులు మరియు పిల్లల పోషకాహారం మరియు మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి రూపొందించబడిందన్నారు. నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ గ్రూప్ యొక్క ప్రధాన హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్‌పై నిర్మించబడింది. గర్భధారణ నుండి పిల్లల ప్రారంభ వృద్ధి సంవత్సరాల వరకు మొదటి 1,000 రోజులు శారీరక, మానసిక మరియు మేధో వికాసానికి కీలకమని గ్లోబల్ అధ్యయనాలు హైలైట్ చేస్తున్నాయి. దీనిని పరిష్కరించడానికి, ఈ ప్రాజెక్ట్ తల్లులు మరియు పిల్లలకు ఉచిత పోషకాహారాన్ని అందిస్తుంది, అలాగే శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వైద్య సేవలను అందిస్తుంది. ప్రారంభంలో, దీనిని ఢిల్లీలోని పట్టణ సమాజాలలో ప్రారంభిస్తారు, ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ, నర్చరింగ్ బిగినింగ్స్ మాకు చాలా ముఖ్యమైన ప్రాజెక్ట్, ఎందుకంటే ఇది మా హంగర్ ఫ్రీ వరల్డ్ చొరవ ప్రభావాన్ని విస్తరిస్తుంది. పిల్లలు గర్భం దాల్చినప్పటి నుండి వారి ప్రారంభ సంవత్సరాల వరకు సరైన పోషకాహారాన్ని పొందినప్పుడు మాత్రమే. వారు మానసికంగా మరియు శారీరకంగా వారి పూర్తి సామర్థ్యానికి ఎదగగలరా? విచారకరంగా, మన సమాజంలో చాలా మంది దీనిని కోల్పోతున్నారన్నారు.

# అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

## - గురుకుల విద్యాపీఠ్ లో నియోజకవర్గ స్థాయి క్రీడలు
## - జిల్లా స్థాయిలో ఎంపికైన 16 మంది క్రీడాకారులు
## - దసరా సెలవులు అనంతరం జిల్లా స్థాయి క్రీడలు



**యాచారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** అండర్ 14 క్రికెట్ విభాగంలో క్రీడా నైపుణ్యాలకు గురుకుల విద్యాపీఠ్ వేదికయ్యింది. నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయి క్రీడా ప్రదర్శనకు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్ లో జోనల్ సెక్రటరీ సుశీల ఆధ్వర్యంలో గురువారం అండర్ 14 విభాగంలో క్రికెట్ క్రీడల్లో నిర్వాహకులు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో దాదాపు 16 మంది క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచిన క్రీడాకారుల్ని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిలో యాచారం మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. దసరా సెలవుల అనంతరం జిల్లా జట్టు ఎంపిక ఉంటుందని చెప్పారు. వీరంతా జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని తమ తమ క్రీడా నైపుణ్యాలతో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారుల్ని పలువురు ప్రశంసించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, టీడీలు నరసింహా, రాజు, యాదమ్మ, అప్సర నిస, కవిత, రాములయ్య, శేఖర్ శ్రీకాంత్, అంజి, హరీష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# భూమి భుక్తి కోసమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం


## సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య
## ఘనంగా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు



**యాచారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** సీపీఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు చింతపట్ల నల్లవెల్లిలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ లు వక్రీకరిస్తూ హిందూ – ముస్లిం వివాదంగా ప్రచారం చేయటం సరైనది కాదని అలా చేస్తే తిరుగుబాటు తప్పదన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అనేక విజయాలు సాధించి లక్షల ఎకరాల భూములు పంచారనీ అన్నారు. ఎందరో మహానుభావులు అసమాన ధైర్య సాహసాల త్యాగాల వల్లే ప్రజలు నేడు మెరుగైన జీవితం గడుపుతున్నారంటే నాటి పోరాటమే కారణమని అన్నారు. నిజాంకు జామిందార్లు, జాగిర్దారులు, దేశ్ముకులు, పటేళ్లు, పట్వారిలు ఊడిగం చేశారనీ వీరి దౌర్జన్యాలు పరాకాష్టకు చేరడం వల్లే తెలంగాణ సాయుధ పోరాటం ఆవిర్భవించింద న్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శి సి హెచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింగ్స్ కాలనీలో చోరీ

## ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డ దుండగులు
## ఇంట్లో ఉన్న 47 తులాల బంగారు ఆభరణాలు, 11 వృల నగదు, ఖరీదైన వాచీలు చోరీ
## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్దేవుపల్లి పోలీసులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు నగదు ఖరీదైన వాచీలను ఎత్తుకెళ్లిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింగ్స్ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కింగ్స్ కాలనీకి చెందిన నూరుద్దీన్ కుటుంబ సభ్యులతో కలిసి సౌదీ అరేబియాలో నివాసం ఉంటున్నారు. ఇటీవలే కింగ్స్ కాలనీకి వచ్చి వారు ఆగస్టు 21వ కింగ్స్ కాలనీలోని తమ ఇంటికి తాళం వేసి తిరిగి సౌదీ అరేబియా కు వెళ్లారు. తాళం వేసిన ఇంటి పై వాచ్మెన్ పవన్ క్షత్రి నివసిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో సౌండ్ రావడంతో వాచ్మెన్ కిందికి వచ్చి చూడగా అప్పటికే ఇంటి వెనక వైపు తాళాలు పగలగొట్టి ఉండడం వాచ్మెన్ గమనించాడు వెంటనే యజమాని బంధువు అస్లంకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా వారు వచ్చి చోరీ జరిగినట్లు తెలుసుకొని వెంటనే మైలార్దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఇంటికి ఉన్న సీసీ కెమెరాలు గత ఆరు నెలలుగా పని చేయడం లేదని తెలిపారు. ఇంట్లో ఉన్న 47 తులాల బంగారు ఆభరణాలు, 11 వేల నగదు, ఖరీదైన వాచీలు దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ ఆవిష్కరణ

## - ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...

**సోమాజిగూడ, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)** : మారుతి సుజుకి తన కొత్త విక్టోరిస్ కారు ను పవన్ మోటార్స్ షోరూమ్‌లో ఆవిష్కరించింది. హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ, ఆధునిక భద్రతా ఫీచర్లు మరియు ఫైవ్ స్టార్ భారత్ ఎన్ క్యాప్ రేటింగ్ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుతి కారు అంటే ఒక ట్రెండ్ ఇండియా లోనే చాలా మంది ఎక్కువగా వాడే కార్ మారుతి ఇపుడు పవన్ మోటార్స్ కొత్త మారుతి విక్టోరిస్ కారును తీసుకోవచ్చారు ఈ కార్ చాలా లగ్జరీస్ గా ఉంది ఇంతా తక్కువ బడ్జెట్ లో ఇంత మంచి కారును అని సదుపాయాలతో మారుతి తీసుకరవడం చాలా సంతోషంగా ఉంది ముఖ్యమంగా మధ్య తరగతి వాళ్ళని కూడా దృష్టి లో పెట్టుకో మారుతి వాళ్ళు ఈ కార్ ను తీసుకవచ్చింనదుకు వాళ్ళని అభినందింస్తున్నా అన్నారు. కొత్త విక్టోరిస్ 1.5 లీటర్ హైబ్రిడ్ కారు పెట్రోల్ మరియు సిఎన్జి ఆప్షన్లలో అందుబాటులో ఉంది. పెట్రోల్ మోడల్ 21.18 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుండగా, హైబ్రిడ్ ఈ సివిటి మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుందన్నారు . భద్రతలో ఇది భారత్ ఎన్ క్యాప్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిందన్నారు . ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్. సురేష్ బాబు, ఆర్ఎం ప్రతిబన్ మరియు పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపలి , సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ప్రజ నాయకులు, మృధుస్వ భా వి,చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డా. రంజి త్ రెడ్డి కి హృద య పూ ర్వక జన్మదిన శుభాకా ంక్షలు తెలిపిన బి జగదీశ్వర్ గౌడ్.చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం గురువారం జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,డీసీసీ నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మునీరాబాద్ ను మోడల్ వార్డ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం

### కమిషనర్ వెంకట గోపాల్



**మేడ్చల్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** గుండ్లపచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మునీరాబాద్ గ్రామాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ గురువారం సందర్శించారు. గ్రామంలో గల డ్రైనేజి, వైకుంఠదామం, క్రీడా ప్రాంగాణం, పార్కును సందర్శించి అక్కడ అవసరమయ్యే పలు అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి స్థానికంగా ఉపయోగించుకొనుటకు వెసులుబాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరు చెత్తను మున్సిపల్ నుండి వచ్చే వాహనాలలోనే వేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసిన, కాల్చిన వారిపై తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునీరాబాద్ మాజీ సర్పంచ్ చిట్టిమిల్ల గణేష్, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు

# వెనక్కిపంపే వరకు న్యాయ పోరాటాలు చేస్తాం

### ఎస్ఎవిటి సేవ్ టీచర్స్ సంఘం

### పలు ప్రభుత్వ బడుల్లో సంఘం సభ్యత్వ నమోదు

### నమ్మకంతో సభ్యులుగా చేరిన టీచర్లకు కృతజ్ఞతలు



**యాచారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** మండలంలోని కొత్తపల్లి జడ్పీ హైస్కూల్ ఇతర ఆయా గ్రామాల పాఠశాలల్లో గురువారం ఎస్ఎవిటి సేవ్ టీచర్స్ మండల అధ్యక్షులు ముచర్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలోసభ్యత్వ నమోదును నిర్వహించారు. సేవ్ టీచర్స్ సంఘంపై నమ్మకంతో సభ్యులుగా చేరిన టీచర్లందరికీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. జిఓ317 ద్వారా జిల్లాలోకి క్యాడర్ స్ట్రెంత్ కు మించి వివిధ జిల్లాల నుండి వచ్చిన వారిని వెనక్కిపంపే వరకు న్యాయం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. రాజ్యాంగం ద్వారా స్థానికులకు 371 డి రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా కల్పించిన హక్కుల రక్షణకు కృషి చేస్తామన్నారు. బదిలీలలో, ప్రమోషన్లలో జిల్లా ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సరిచేసేవరకు నిరంతరం పోరాడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మధుకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బత్తుల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా రఘు గౌడ్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘు గౌడ్ జన్మదిన వేడుకలు నాయకుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరకు కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియ ఎర్ నాయకులు మాచర్ల విష్ణు, మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, పంతం వెంకటేశ్వర్లు రఘు గౌడు కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బస్తీలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ ముందు నడిచే వ్యక్తి రఘు గౌడ్ అని అన్నారు.

# క్లీన్ ఇండియన్ సాధించేందుకే స్వచ్ భారత్ కార్యక్రమం

### - రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

### - సేవ పక్వాడలో భాగంగా మైలార్దేవుపల్లి డివిజన్ సాయిబాబా నగర్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** క్లీన్ ఇండియన్ సాధించేందుకే స్వచ్ భారత్ కార్యక్రమం అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి డివిజన్ సాయి బాబా నగర్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్త బండ్లలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాని మేక్ ఇండియా క్లీన్ ఇండియాగా తీర్చి దిద్దడానికి ప్రధాని మోడీ అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. క్లీన్ ఇండియాను సాధించాలన్న సత్సంకల్పంతో 2014 అక్టోబరు 2న భారత ప్రధాని నరేంద్ర మోదీ 'స్వచ్ఛ భారత్'కు శ్రీకారం చుట్టారని బహిరంగ మలవిసర్జనను అరికట్టడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ మిషన్ ప్రచారాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 100 మిలియన్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించారు 6 లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారాయి కొనియాడారు. సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మనందరం కూడా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలకు కానుకగా మైలార్దేవుపల్లి డివిజన్ ని స్వచ్ మైలార్ దేవ్ పల్లిగా తీర్చిదిద్దుకోవాలని అందరూ తమ వంతు బాధ్యతగా కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛతపై కాలనీ బస్తీలలో అవగాహన కల్పిస్తూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్ధన్,నాయకులు సంతు గౌడ్, రావుల భాస్కర్, వెంకటరమణ,మురళీధర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, మసూదన్ రెడ్డి, నరసింహ, అడికి రాజు, శ్రీకాంత్ రెడ్డి, వినయ్ రెడ్డి,గోపాల్ నాయక్, శేఖర్, రామారావు,ప్రభుదాస్, కురుమయ్య,శంకర్ రెడ్డి, జిహెచ్ఎంసి జవాన్ శేఖర్,ఎస్ఎఫ్ఐ ప్రకాష్ , మహేందర్, రాంకీ సిబ్బంది, రాకేష్, శానిటేషన్ సిబ్బంది అధిక తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్ లో రాజకీయ కుట్రలు ఏంటి..?

**మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరగలేదు**
**అంతా పారదర్శకం**
**మోడల్ స్కూల్ పై రాజకీయ నాయకులకు అత్యుత్సాహం ఎందుకు**
**మోడల్ స్కూల్ పై అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు స్పందించాలి**
**గతంలో మోడల్ స్కూల్ నుండి ఫారన్ కి వెళ్లేవాళ్లు ఐదుగురు సర్పంచుల వీసా ఎలా వచ్చాయి**
**గత ప్రిన్సిపాల్ ధనుంజయ ఉన్నప్పుడు భారీగా స్కాం జరిగినప్పుడు ఎందుకు పట్టించుకోలేదు**
**మోడల్ స్కూల్లో ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిపై దృష్టి పెట్టాలి**
**మహేశ్వరం బీజేవైఎం అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్**





**మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ మోడల్ స్కూల్ చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయని ఈ సందర్భంగా మోడల్ స్కూల్ పై వస్తున్న ఆరోపణలు తెలుసుకున్న మహేశ్వరం బీజేవైఎం అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మోడల్ స్కూల్ ని బద్నామ్ చేయడానికి కొందరు కావాలని కుట్రలు చేస్తున్నారని శ్రవణ్ అన్నారు. మహేశ్వరం మోడల్ స్కూల్ లో ఎలాంటి అవకతవకలు జరగలేదు అంతా పారదర్శకంగా ఉందని శ్రవణ్ అన్నారు. స్కావెంజర్లకు వేతనం గత ప్రిన్సిపాల్ 2024లో తీర్మానం ప్రకారం 7000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు కూడా ఇస్తున్నారని కానీ వారు జీతం సరిపోవటం లేదని 10000 రూపాయలు అడిగారు. విజ్ఞప్తి వల్ల 10,000 రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. మాకు 7000 ఇచ్చారు. 10000 ఇవ్వాలని స్కావెంజర్ల కోరారు. స్కావెంజర్లకు 10000 ఇవ్వాలని కానీ 7000 మాత్రమే ఇచ్చారని ఇటీవల పేపర్లు రావడంతో డీఈఓ స్పందించి వెంటనే వారికి మిగతా మూడు వేలు ఇవ్వాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను ఆదేశించడంతో వారికి 3000 ఇచ్చి సంతకం తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా స్కామ్ జరగలేదని అందరి తీర్మానం ఆమోదంతో వారికి డబ్బులు ఇవ్వడం జరిగిందని మోడల్ స్కూల్లో పారదర్శకంగా ఉన్న కొందరు వ్యక్తిగతంగా రాజకీయాలు కుట్ర చేస్తూ మోడల్ స్కూల్ ను ఇబ్బందులు చేయాలని చూస్తున్నారని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ లో ఎలాంటి అవినీతి జరగలేదని గత ప్రిన్సిపాల్ ధనుంజయ అవినీతి చేసినా ఎందుకు పట్టించుకోలేదని శ్రవణ్ ప్రశ్నించారు. గత ప్రిన్సిపాల్ ధనుంజయ లక్షల రూపాయలు స్కామ్ జరిగిందని ఆధారాలతో సహా నిరూపిస్తానని ఎప్పుడు ఎక్కడైన చర్చకు సిద్ధమని శ్రవణ సవాల్ విసిరారు. గత ప్రిన్సిపాల్ ధనుంజయ విద్యార్థులందరూ ఫారన్ కు తీసుకుపోవాలని విద్యార్థులతో పాటు స్కూలుకు సంబంధం లేని ఐదుగురు సర్పంచులు లకు ఎలా వీసా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇతరులకు వీసాలు వారికి ఎలా వచ్చాయని ఏం జరిగిందో పూర్తిగా విచారణ జరిపించాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. సర్పంచులకే కాకుండా వీసాలు ఇంకా ఎవరెవరికి ఇచ్చారు అని పూర్తిగా విచారణ జరిపించి నిజ నిర్ధారణ చేయాలని అన్నారు. మహేశ్వరం ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటిగా మహేశ్వరం నుండి తరలిపోతుంటే ఎవరూ పట్టించుకోరు కానీ ఆదర్శవంతమైన మోడల్ స్కూల్లో కూడా ఇక్కడ నుండి తరలించాలని కుట్ర జరుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. స్కూల్లో విద్యార్థులకు తినడానికి భోజన హాల్ లేక ఎండలో వానలో తింటున్నారని, భోజనాలు వండడానికి వంట గదిలేక ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యలు పట్టించుకోరు కానీ ఎలాంటి స్కాం జరగకున్న స్కాం జరిగిందని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని శ్రవణ్ ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కాలేజీకి గతంలో ఐదు కోట్లు మంజూరు అయితే ఇప్పటి వరకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కారం చేసే ఆలోచన చేయకుండా కేవలం మోడల్ స్కూల్లో ఇబ్బందులకు గురి చేయడానికి కొందరు కావాలని కుట్ర చేస్తున్నారని వారిని వదిలి పెట్టె ప్రసక్తే లేదని శ్రవణ్ అన్నారు. మోడల్ స్కూల్ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒకరు సహకరించాలని కోరారు. ఒకవేళ నిజంగానే మోడల్ స్కూల్లో స్కాం జరిగితే జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ ఇతర అధికారులకు ఫిర్యాదు చేయాలని అంతేకాని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని శ్రవణ హితువు పలికారు.

# నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

**- 300 ఇళ్లను తనిఖీ చేసి 1000 మంది వివరాలు సేకరన**
**- మూడు లిక్కర్ కేసులు, రెండు గంజాయి కేసులు నమోదు**
**- మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన డీసీపీ ఎన్.కోటిరెడ్డి**








**మేడ్చల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ అద్దాని సత్యనారాయణ ఆధ్వర్యంలో 176 మంది పోలీస్ సిబ్బందితో గురువారం సాయంత్రం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో గల 300 ఇళ్లలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి 1000 మంది వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధృవపత్రాలు లేని 18 ద్విచక్రవాహనాలు, రెండు కార్లను స్వాధీనం చేసుకుని మూడు లిక్కర్ కేసులు, రెండు గంజాయి కేసులు నమోదు చేయగా 188 వాహనాలపై పెండింగ్ లో ఉన్న రూ. 91 వేల ట్రాఫిక్ చలాన్లను వసూలు చేయగా డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసినట్లు డీసీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించవద్దన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో డయల్ 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, తెలంగాణ స్టేట్ పోలీస్, ఏఆర్ పోలీస్, ఎస్ఓటి, టాస్క్ ఫోర్స్, ట్రాఫిక్, మహిళా పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**- శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారుల తనిఖీలు**
**- కువైట్ నుంచి వచ్చిన ముగ్గురు ప్రయాణికుల అరెస్ట్**
**- వారి వద్ద నుంచి 3.36 కోట్ల విలువ చేసే 3 కిలోల 379.600 గ్రాముల బంగారం స్వాధీనం**
**- బంగారం అక్రమంగా తరలిస్తున్న నిందితులు ఆంధ్రప్రదేశ్ చెందిన వారిగా గుర్తింపు**








**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా బంగారాన్ని అక్రమ రవాణా చేస్తూ డిఆర్ఐ అధికారులకు పట్టుపట్ట ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విదేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో కువైట్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన ప్రయాణికులను తనిఖీలు నిర్వహిస్తుండగా కొందరు వ్యక్తులు తమ రెండు లగేజీ బ్యాగులను శంషాబాద్ విమానాశ్రయంలో వదిలి వెళ్లారు. ఆ బ్యాగులను స్కానింగ్ చేసి తనిఖీలు చేయగా అందులో బంగారం ఉన్నట్లు గుర్తించారు. ఆలగేజీ బ్యాగులో ఒక బ్యాగులో ఐరన్ బాక్స్ లో బంగారాన్ని దాచి తరలిస్తున్నట్టు గుర్తించారు. మరో బ్యాగులో బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రెండు లగేజీ బ్యాగుల నుండి 3. 36 కోట్ల విలువ చేసే 3 కిలోల 379. 600 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. లగేజీ బ్యాగుల ఆధారంగా ఎంక్వయిరీ చేయగా ఈ బంగారాన్ని తరలిస్తున్న వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చెందిన అన్నమయ్య జిల్లాకు, కడప జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారిపై కస్టమ్స్ చట్టం 1982 నిబంధన ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# అన్నదానం మహా ప్రసాదం..



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్. సెప్టెంబర్ . 18 (ప్రజా జ్యోతి ).**
అన్నదానం మహా ప్రసాదం అనేది అన్నదానం యొక్క గొప్పతనాన్ని సూచిస్తుంది, ఎందుకంటే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని నమ్ముతారు మరియు ఆహారం ప్రాథమిక అవసరం కాబట్టి, దానిని దానం చేయడం అత్యంత పుణ్యకార్యమని భావిస్తారు. అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు . ఈ నేపథ్యం లో ప్రముఖ పారిశ్రామిన వేత్త , లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ ప్రసిడెంట్ పృద్వినాధ్ సతీమణి వర్ధంతి ని పురస్కరించుకుని వారి కుటుంబసభ్యులు గురువారం బోయినపల్లి నల్లపోచమ్మ ఆలయం లో అన్నదాన కార్యక్రమని నిరవహించారు ఈ కార్యక్రమాన్ని కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య తిధిగా ఫల్గుణి అన్నదాన మహా ప్రసాద కార్యక్రమని ప్రారంభించారు , ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. అన్నదానం చేయడం ద్వారా పూర్వీకులను సంతోషపెట్టవచ్చు, గత కర్మలను తొలగించుకోవచ్చు మరియు స్వీకరించిన వారి ఆశీర్వాదాలతో జీవితంలో సానుకూలతలు వస్తాయని హిందువుల అన్నమకమని అన్నారు రు. హిందువులు హిందువులు భావిస్తారని అన్నదానం యొక్క ప్రాముఖ్యత:ఆహారం ప్రాణానికి మూలం, మరియు దానిని దానం చేయడం గొప్ప పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. అని తెలిపారు ఈ కార్యక్రమం లో కుటుంభ సభ్యులు అనిల్. సునీల్.. ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్. పుట్టి నరసింహ. రామరావు. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ళ మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డికి శుభాకాంక్షల తెలిపిన గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ



**మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తిత్వం,అందర్నీ చిరునవ్వుతో పలకరించే తత్వం. కల్మషం లేని వ్యక్తి, చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి ప్రజా సేవలో కొనసాగాలని అని వారు కోరారు.

## డబుల్ లైన్ రోడ్డుకు సిఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయడం పట్ల

**- హర్షం వ్యక్తం చేసిన అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజక టవర్గం శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తివ మ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి. ఆం ̄. ఐ. ఎఫ్ నిధులు మంజూరు చేస్తు న్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కి, గంగాపురం కిషన్ రెడ్డి కి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరాములు గారు కృతజ్ఞతలు తెలిపారు.

# మహేశ్వరంలో ఉన్న సబ్ రిజిస్టార్ కార్యాలయంను తరలించొద్దు

## రంగారెడ్డి జిల్లా అడిషనల్ ఐజి మొవ్వ వెంకట రాజేష్ ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్




**మహేశ్వరం, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా సేవాలందిస్తున్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తుక్కుగుడా మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ కు తరలించే విషయమై జిల్లా అడిషనల్ ఐజి ని కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మహేశ్వరం నుండి తరలించడం సబబు కాదని ఒక్కొక్కటిగా ప్రభుత్వ కార్యాలయాలను తరలించుకుంటు పోతే నియోజకవర్గ కేంద్రంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా మిగలదని దయచేసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతే టిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణా యాదవ్, ఫరిద్, మిద్దింటి సిద్దు,బొమ్మనమోని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్






**శామీర్ పేట్, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి)** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిరాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. నిబంధనలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు నోటీసులు జారీ చేసినా, దర్జాగా ఫంక్షన్ హాల్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇందుకు అధికారుల అండదండలు మెండుగా ఉండటంతోనే అక్రమార్కుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఫంక్షన్ హాల్ ,కమర్షియల్ సెట్టర్ల కు నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు అందడం వల్లే తూముకుంట పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. దీంతో అంతులేని అక్రమ నిర్మాణాలకు తూముకుంట అడ్డాగా మారుతోంది. తుంకుంట మున్సిపాలిటీలోని సాయి నగర్ కాలనీ సర్వే నెం. 334లో సంబంధిత అధికారుల అనుమతి లేకుండా శ్రీ నోముల మధుసూధన్ రెడ్డి %ఉ% నోముల సులోచన రెడ్డి ఓ ఫంక్షన్ హాల్ కోసం ఒక షెడ్ నిర్మిస్తున్నారని, అనుమతి లేని అక్రమ నిర్మాణానం పై చర్యలు తీసుకోవాలని తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ మాసబ్ ట్యాంక్ లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు, తుంకుంట మునిసిపాలిటీ అధికారులు 14.09.2025న నిర్మాణాన్ని ఆపాలని నోటీసు జారీ చేసిందనీ, అయినప్పటికీ నోముల మధుసూధన్ రెడ్డి,నోముల సులోచన రెడ్డి లు నిర్మాణాలు చేపడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. తుంకుంట మునిని పాలిటీ అధికారులు ఆ స్థలాన్నిమరోసారి సందర్శించి అనధికార నిర్మాణాన్ని గమనించి, నోటీసు జారీ చేయడం ద్వారా ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్ అధికారుల ఆదేశాన్ని ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రజల ఆశీస్సులతో భూస్వాముల కుట్రలు కుతంత్రాలను తిప్పి కొడతాం

## మా లక్ష్యం నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించడం

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సాక్షిగా మడమతిప్పం మాట తప్పం

## ప్రలోభాలకు ఒత్తిళ్లకు తలొగ్గే వాళ్ళం అయితే భూ పోరాటం మూడు సంవత్సరాలకు చేరుకునేదా?

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర నాయకుల భావోద్వేగ ప్రసంగం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** భారత స్వాతంత్ర ఉద్యమం నుండి మొదలుపెట్టి మొన్నటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు త్యాగాలకి సిద్ధపడటంలో కమ్యూనిస్టులదే సువర్ణాక్షరాలతో లిఖించే చరిత్ర అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ముగింపు సభని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ తెల్ల దొరల నుండి భారతదేశానికి 1947 లో స్వాతంత్రం లభిస్తే హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పాలనలో వెట్టిచాకిరి చేస్తూ బానిసలుగా బతుకుతూ ఆత్మ గౌరవాన్ని చంపుకొని కనీసం మనుషులుగా గౌరవించని నిజాం పాలనలో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొయినుద్దీన్ లాంటి వారు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాటం చేసి నిజాం పాలన మెడలు వంచి భూస్వాముల అక్రమంగా గుంజుకున్నా పది లక్షల పైగా ఎకరాల భూమిని తిరిగి రైతులకు పంచి 3500 పైగా గ్రామాలని విముక్తి చేసిన చరిత్ర సాయుధ పోరాటానిదని అన్నారు.ఆ పోరాటం వల్లనే కూలి చేసే తల్లుల నుండి వ్యవసాయం చేసే రైతుల వరకు ప్రతి ఒక్కరు తుపాకులు పట్టి సాయుధ పోరాటం చేసి తమ ప్రాంతాన్ని విముక్తి ప్రాంతంగా ప్రకటించుకున్నారని గుర్తు చేసుకున్నారు. సాయుధ పోరాటం వల్లనే 1948 సెప్టెంబర్ 17 నాడు హైదరాబాద్ సంస్థానానికి మరీ ముఖ్యంగా తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలకి స్వాతంత్రం లభించిందని తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుండి నేటి వరకు భూమిలేని పేద ప్రజలకు భూములు పంచాలని పోరాటం చేస్తుందని,ఇండ్లు లేని నిరుపేదలకి ఇండ్ల కొరకు కృషి చేస్తుందని అన్నారు. కుంట్లూరు భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ మౌలిక వసతులను ప్రభుత్వం వెంటనే కల్పించాలని,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు,భూదాన భూములు,బంజరు భూములు ఇలా అనేక రకాల భూములు ఖాళీగా ఉన్నాయని ఆ మిగులు భూములన్నిటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి లేని నిరుపేదలందరికీ పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ వందేళ్ళ తర్వాత కూడా కమ్యూనిస్టు పార్టీ భూముల కొరకే పోరాటం చేస్తుందని అది నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటుందని పీడిత వర్గాల వైపు దాని ప్రయాణం ఉంటుందని అన్నారు. తమ జీవితకాలమంతా పేద ప్రజల కోసమే పని చేసాం తప్ప ఎన్నడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదని అందోజు రవీంద్ర చారి,తనపై కొంతమంది కుట్రపూరితంగా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తుది శ్వాస వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తమ పోరాటం ఉంటుందని వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకున్న ఇండ్లు లేని పేదలందరికీ పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రజల ఆశీస్సులు తమపై ఉన్నన్ని రోజులు భూస్వాముల కుట్రలు కుతంత్రాలు తమపై పనిచేయమన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఈ క్రమంలో మడమ తిప్పడం మాట తప్పడం ఉండదన్నారు. గుడిసెల వద్ద డబ్బులు వసూలు చేశామంటూ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ఆలోచనలు చేసే వాళ్ళం అయితే భూ పోరాటం మూడు సంవత్సరాలకు చేరుకునేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి,పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్,ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ,హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీదేవి,వంశీ వర్ధన్ రెడ్డి, మెట్టు సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, మాధవరెడ్డి,వేణుగోపాల చారి,నవనీత,అమనగంటి వెంకన్న, గణేష్, శోభన్,దాసరి ప్రసాద్,పేరాల గోపి,మధు,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రజలకు రుణపడి ఉంటా

## - మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**చేవెళ్ల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** రాజకీయ జీవితాన్ని ఇచ్చిన చేవెళ్ల ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ఉంటానని ఈ జీవితం చేవెళ్ల ప్రజలకు అంకితం అని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి పూల బొకే అందజేసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ పరిధి తన కుటుంబమని అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ఏ అవసరం వచ్చిన తన ముందుంటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకున్న కృషి చేస్తానని పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత ప్రజాసేవ చేయాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. చేవెళ్ల ఎంపీగా గెలిచిన రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రాంత ప్రజలకు ఎంతో చేరువ అయ్యారని ఏ సమస్య ఉన్న స్పందించే వారిని వారు తెలిపారు. తన సొంత ఖర్చులతో చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, పొట్ట దయాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాణిక్య రెడ్డి, ఆర్ శ్రీనివాస్, సాయి కిరణ్ గౌడ్, జగన్ గౌడ్, అత్తెలి రవీందర్ రెడ్డి, కవాడి రాజా వర్ధన్ రెడ్డి, మహేందర్, సుశాంత్, శ్రీరామ్ రెడ్డి, యాదిరెడ్డి, నర్సింలు, మద్దెల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, శేఖర్ రెడ్డి, చేవెళ్ల ప్రాంత ప్రజలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉద్దేశించి డిజిపి జితేందర్ స్ఫూర్తిదాయక ఉపన్యాస శీ



**వెంగళరావు నగర్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి) :** వెంగళరావు నగర్‌లోని నలంద విద్యాసంస్థల లో గురువారం నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం కు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక నాయకత్వం మరియు ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పని చేసే ఉత్తమ పౌరు లు గా ఎదగాలన్నారు. జ్ఞానం, విలువలు మరియు ద్వారా మార్గనిర్దేశం చేయబడిన నాయకుల తరాన్ని మన విద్యా సంస్థలు మన దేశానికి అందించాలన్నారు. విద్యార్థులు, విద్యారంగంలో రాణించడమే కాకుండా, విలువలు మరియు వ్యక్తిత్వంతో ఎదగాలన్నారు. విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడం గురించి మాత్రమే కాదు, స్వీయ క్రమశిక్షణ, తెలివితేటలు మరియు నైతిక విలువలతో వ్యక్తిత్వాన్ని రూపొందించడం గురించి కూడా. విద్యార్థులు తమ అంతర్గత బలాలను పెంపొందించుకోవాలని మరియు వారి నైతిక సామర్థ్యాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. జీవితంలో సరైన లక్ష్యం ను ఎంపిక చేసుకుని క్రమశిక్షణ తో విద్యాను అభ్యసించ లన్నారు. – తన శక్తిని గుర్తు చేసే వరకు హనుమంతుడు గ్రహించలేదు :

– మీలో ప్రతి ఒక్కరూ హనుమంతుడిలాగే మీలో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. హనుమంతుడు తన అపారమైన శక్తిని తనకు గుర్తు చేసే వరకు గ్రహించలేదు. అదేవిధంగా, చాలా సార్లు మీలో దాగి ఉన్న అసాధారణ ప్రతిభ, ధైర్యం మరియు జ్ఞానం గురించి మీకు తెలియకపోవచ్చు అని డీజీపీ అన్నారు. మేధస్సు వలనే అమెరికా లో మన భారతీయ లు జనాభా 2 శాతం కానీ అమెరికా జిడిపి కి 8 శాతం అందిస్తున్నారన్నారు.

**– భారతదేశంలో తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ :**

– మన పనిని మనమే మూల్యాంకన చేసుకోవాలని, దేశ వ్యాప్తంగా పోలీసులు పని తీరు పట్ల నిర్వహించిన నివేదిక లో తెలంగాణ పోలీస్ మొదటి స్థానములో నిలిచిందని డీజీపీ జితేందర్ అన్నారు. ప్రజలకు ఎవరికీ ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులలో అయినా పోలీస్ ల అవసరం పడిన, ఏదైనా ప్రమాదంలో, అపాయంలో వసరం పడిన వెంటనే డయల్100 కు కాల్ చేయాలనీ, చేసిన వెంటనే 10 నిమిషాలలో స్థానిక పోలీస్ లు అందుబాటులో ఉంటారని అన్నారు. హైదరాబాద్ లో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ ఉందన్నారు. ట్రాఫిక్ రద్దీని బట్టి ఆటో స్వీయ సర్దుబాటు చేసుకుంటుదని అన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ట్రాఫిక్ వ్యవస్థలో కూడా మెరుగు స్థానంలో ఉన్నామన్నారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమయంలో వాహనాలు గంటకు 23కిమి కదులుతుండగా, ఇతర ప్రాంతాలలో అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెంటర్ అండ్ లా ఎక్సలెన్స్ సివిల్ సర్వీసెస్ రాంబాబు, నలంద విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రాజు మంతెన, డైరెక్టర్ సూర్య మంతెన, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకొమ్మ విరిగిపడి విద్యార్థి సుశాంత్ కు తీవ్రగాయాలు



**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** చెట్టుకొమ్మ విరిగివిద్యార్థి సుశాంత్ తలపైపడితీవ్రగాయాలుఅవ్వడం జరిగింది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం (ఎస్ జి ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 14 –17 విభాగంలో గురువారం రోజు బాల బాలికలకు వేరువేరుగా కబ్బడి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా తాండూర్ నియోజకవర్గం వివిధ మండల నుంచి వచ్చిన విద్యార్థులు కబడ్డీ పోటీల టీమ్స్ డ్రా తీస్తుండగా పక్కనే ఉన్న నీలగిరి చెట్ల కింద తోటి విద్యార్థులతో జీన్సగ్గర్తి మెడల్ స్కూల్ విద్యార్థి, తాండూర్ వాల్మీకి నగర్ కు చెందిన సుశాంత్ తలపై వర్షానికి నానిన దురిసిపోయిన నీలగిరి చెట్టుకొమ్మ తలపై పడడం జరిగింది అక్కడే ఉన్న ఉపాధ్యాయులు బషీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడ ట్రీట్మెంట్ చేసి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్ రిఫర్ చేయడం జరిగింది. అక్కడినుండి తీసుకు వెళ్లడానికి 108 అంబులెన్స్ కుఫోన్ చేస్తే వారు సరియైన సమాధానం ఇవ్వలేకపోయారు అది గమనించిన ఉపాధ్యాయులు వారి సొంత కారులో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి విద్యార్థిని హైదరాబాదు ఆస్పత్రులకు తీసుకువెళ్లాలని సూచించారు. విద్యార్థి తల్లిదండ్రులు హైదరాబాదులో ఆల్వి ఆస్పత్రిలో చేర్పించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

**నీలగిరి చెట్లను తొలగించాలి**

ఇప్పటికైనా బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో ఉన్న అట్టి మూడు నీలగిరి చెట్లను తొలగించాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.





# విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

## -ఎమ్మెల్యే టిఆర్ఆర్

## - పరిగి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** పరిగి ప్రభుత్వ హాస్పిటల్‌లో తెలంగాణ ప్రభుత్వం అలాగే టిఆర్ఆర్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం (స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరం) ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాస్పిటల్‌లోని వార్డులన్నీ ఎమ్మెల్యే సందర్శించి వైద్యుల నుండి చికిత్సా విధానాలపై వివరాలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని, పరిగి నియోజకవర్గని విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నదని, ప్రజల ఆరోగ్యం,విద్య కోసం మరిన్ని కార్యక్రమాలను తీసుకువస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులకు, టిఆర్ఆర్ మెడికల్ కళాశాల వైద్య బృందానికి ఎమ్మెల్యే సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ అయూబ్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, వైద్యుల బృందం, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్, అనెం ఆంజనేయులు, మల్లేష్, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, సాయిరాం, యువజన కాంగ్రెస్ నాయకులు, జగన్, నాగవర్ధన్, రామకృష్ణారెడ్డి, గణేష్, అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

## - వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కే సుజాత



**చేవెళ్ల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనాలతో అధిగ దిగుబడి సాధ్యమవుతుందని అందులో భాగంగా ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలను అందించాలని ఉద్దేశంతో మొదలుపెట్టిన క్యూ ఎస్ సి వి కార్యక్రమం జూన్ మాసంలో చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాలలో అనువైన వరి జొన్న మరియు కంది విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ వ్యవసాయ శాఖ సౌజన్యంతో రైతులకు అందజేశారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర రావులపల్లి గ్రామాలలో కూనరం సన్నలు వరి రకం యొక్క సామర్థ్యాన్ని పర్యవేక్షించేందుకు బయోటెక్నాలజీ విభాగం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే సుజాత వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. మొక్కల పెరుగుదల సామర్థ్యం చూసి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏఈఓ బాల కోటేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాపోలు రిత్విక్ శాలివాహన జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్,సామాజిక కార్యకర్త రాపోలు లిం గస్వామి చిన్న కుమారుడు రాపోలు రిత్విక్ జన్మదిన సందర్భంగా సైదాబాద్ లో శాలువా కప్పి,కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాపోలు లింగస్వామి, రాపోలు రేణుక, రాపోలు కార్తీక్, సుమ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**చేవెళ్ల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు తెలంగాణ సంప్రదాయ సంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలు తీసుకువచ్చి, సంప్రదాయం ఉట్టి పడేలా పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూల పండుగ నిర్వహించడం మన గొప్పదనం అన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతిని పరిరక్షించుకోని భవిష్యత్ తరాలకు అందజేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించిన విద్యార్థినులను అభినందించారు. అనంతరం బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ ఉత్సవాలలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్**



**చేవెళ్ల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నాయకుడు ప్రజల మెచ్చిన ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయన నివాసంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామెన బీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండల కేంద్రంలో ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నికలు



**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిషత్–కుల్కచర్ల మండలం ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ సంఘటిత విద్యార్థి శక్తిని చాటేలా సంస్థ యొక్క దిశ కార్యచరణ మరియు సేవా సిద్ధాంత లపై అవగాహన కల్పించడం గురించి మాట్లాడడం జరిగిందినూతన కమిటీ:– కుల్కచర్ల మండలం కన్వీనర్ గా హనుమంతు ఉపాధ్యక్షులుగా మహేష్ సంయుక్త కార్యదర్శిగా గౌతమ్ మారుతీ మహిళా కన్వీనర్ గా సింధు కళామంచ్ కన్వీనర్ గా అంఖిత ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా భరత్ కుమార్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా వినయ్ సోషల్ మీడియా కన్వీనర్ గా భారత్ ఖేల్ కన్వీనర్ గా అరవింద్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల ఏబీవీపీ కన్వీనర్ హనుమంతు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు కాలేజీల యజమాయేసి ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.






**మోమిన్పేట్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను గురువారము నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా ఎంపీడీఓ విజయలక్ష్మి. ఎంఈఓ మల్లేశం శాలువా పూలమాలలతో సన్మానించారు. మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన 16 మందికి ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులు సన్మానం చేశారు. 16 మంది ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయుడు వృత్తి పవిత్రమైందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్. రమేష్. ప్రభాకర్. మధుకర్. పద్మారావు. సురేష్. ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం ల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా లో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**



**వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. గురు వారము రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నందున కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికినారు. ముందుగా పోలీస్ వారి చే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరము జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వారితో మాట్లాడారు. బి ఎల్ ఓ ల పేర్లు ఇచ్చారా?, ఓటరు జాబితా పూర్తి అయినదా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హోలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యాలాల్ మండలంలో రెచ్చిపోతున్న మట్టి, ఇసుక మాఫియా,

**- ఇంద్రమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా**



**యాలాల్ సెప్టెంబర్18 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం కేంద్రంలో ఇసుక దందా జోరుగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు ఇసుక కోసం అనుమతి ఇవ్వడంతో కొందరు ఇందిరమ్మ ఇల్లు. కాకుండానే ప్రైవేట్ లో విక్రయించడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరిట రెండు ట్రిప్పులు ఇసుక అనుమతి ఉంటే 10 ట్రాక్టర్లు అక్రమ ఇసుక దందా యాలాల అనుబంధ గ్రామమైన గోవిందరావు పేట్ గ్రామంలో ఇసుక విక్రయదారులు తమ ట్రాక్టర్లలో ప్రభుత్వానికి పనులు చెల్లించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమ ఇసుక దందా చేస్తున్నారు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులు ఇవ్వాలని అధికారులకు ప్రజా ప్రతినిధులు కోరడంతో ఇదే అదునుగా ఇసుక విక్రయదారులు ఇసుకకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా నేరుగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక తరలిస్తూ అక్రమదందా చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు, అక్రమంగా ఇసుక దందా చేకుండా నిబంధనల ప్రకారంగా అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమ దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. ఆక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని చాలామంది ప్రజలు కోరుతున్నారు. గోవిందరావు పేట్ వాగు నుండి టీఎస్ 34 టిఏ 2610 నంబరు గల ట్రాక్టర్ తాండూరు ఎమ్మార్వో నుండి అనుమతి పొంది పాతతాండూరు వాగు నుండి అనుమతి ఉండగా గోవిందరావు పేట వాగుకు రాగా అక్కడ యాలాల పోలీసులు తనిఖీ చేయగా తాండూరు అనుమతి చూపించగా అనుమతి తప్పుగా ఉన్నందుకు యాలాల పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి సీజ్ చేసినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు,



# నాడు నిజం తరహాలోనే నేడు ప్రధాని మోదీ వ్యవహరిస్తున్నారు.

**- తెలంగాణ రైతంగా సాయుధ పోరాట అసలైన వారసులు కమ్యూనిస్టులే.**

**- నాడు నిజం. పెత్తందారులకు, నేడు మోదీ కార్పొరేట్ల కు వత్తాసు,**

**- సాయుధ పోరాట స్ఫూర్తి తోనే భూ సంస్కరణలు అమలు.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్, మహిపాల్,**



**ధారూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సిపిఎం ధారూర్ మండల కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్ అధ్వర్యంలో మండల కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్,మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ... నాడు నిజం తరహాలోనే నేడు ప్రధాని మోదీ వ్యవహరిస్తున్నారు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పై మాట్లాడే నైతిక హక్కు ఆర్ఎస్ఎస్ బీజేపీ కీ లేదన్నారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నం మానుకోవాలి అన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ కుట్రలు ట్రంపు కు అంబానీ అదానికి అనుకూలం అన్నారు. ట్రంపు పన్నులు విధిస్తున్న, మోడీ పెదవిప్పడం లేదు. నిజాం నిరంకుశ పాలనలో వారికి గులాములుగా జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్ముఖ్ లలో హిందువులైన జెన్నరెడ్డి ప్రతాపరెడ్డి, విసునూర్ రామచంద్రారెడ్డి, లాంటి దుర్మార్గులు ఉన్నారని ఇలాంటి ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పుచ్చలపల్లి సుందరయ్య గారి నాయకత్వంలో రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలా దేవి, భీమి రెడ్డి నర్సింహ్మా రెడ్డి, తోలి అమరుడు దొడ్డి కొమరయ్య, వీరనారి చాకలి ఐలమ్మ, కాచం క్రిష్ణ మూర్తి, (రాగన్న), ముస్లింలైనా షేక్ బందాగి ముఖ్దుం మొహియుద్దీన్, షోయబుల్లా ఖాన్, అల్లం కుందిమీరి లాంటి మహనీయులు మరెందరో చేసిన పోరాటం ద్వారా చైతన్యం పొం దిన మట్టి మనుషులు తిరుగుబాటుతో ధిక్కార స్వరాలై "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనుషులు చేత "దొర ఏందిరో నీ దోర పికుడేందిరో" అంటూ బందూకులు పట్టించిన. కమ్యూనిస్టులు నడిపిన పోరాట మదిని కొనియాడారు. 4 వేల మంది వీరమరణం పొందారన్నారు. అ పోరాటమే ఫలితమే 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని 3 వేలకు పైగా గ్రామ స్వరాజ్యాలు ఎర్పాటు చేసిన చరిత్రాత్మకమైన పోరాట మన్నారు. కానీ కులం పేర మతం పేర, ప్రాంతం పేరుతో జరిగిన పోరాటం కాదని కానీ ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని కాషాయ మూకలు హిందూ, ముస్లిం పేరుతో మతం రంగు పులిమి బిజెపి రాజకీయ పబ్బం గడుపుకోవాడాని హిందూ ముస్లింలపై మధ్యన చిచ్చు పెట్టుతుందన్నారు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రికరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్ధాలతో కమ్యూనిస్టుల పోరాట చరిత్రను తూడిపేయాలని "రజాఖార్ ఫైల్స్" లాంటి సినిమాలు తీసి సమాజంలోని నేటి యువతి యువకులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పోరాట చైతన్యం కలిగిన వారని బిజెపి మత రాజకీయాలు ఈ గడ్డపై సాగ నివ్వరని హెచ్చరించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన అ పోరాట వారసత్వాన్ని స్ఫూర్తితో ప్రజ సమస్యలపై సిపిఎం పని చేస్తుందని భవిష్యత్తులో ధా రూర్ మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాములో సిపిఎం నాయకులు సుదర్శన్, లక్ష్మయ్య, వెంకటయ్య, మల్లయ్య, వెంకటేష్, చంద్రయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# కొర్విచెడ్ గని పాఠశాల కాంపౌండ్ వాల్, బిసి సర్పంచ్ వార్డ్ మెంబర్ కు అవకాశం కల్పించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి

## - వినతి పత్రం అందించిన గ్రామస్తులు



**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** కొర్విచెడ్ (గని) పాఠశాల కాంపౌండ్ వాల్, బిసి సర్పంచ్ వార్డ్ మెంబర్స్ స్థానిక ఎలక్షన్లో అవకాశం ఇవ్వాలని తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి గురువారం రోజు వినతిపత్రం అందించడం జరిగింది. పాఠశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయాలిపాఠశాల ప్రహరీ గోడ లేక విద్యార్థులకు ఇబ్బందిగా ఏర్పడింది పాములు తేళ్లు పందులు వస్తున్నాయని, మద్యం సీసల్ వేయడం జరుగుతుంది కాబట్టి వెంటనే కొర్విచెడ్ గని పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొర్విచెడ్ గని గ్రామం బీసీలు 65 శాతం ఉన్నాం స్థానిక ఎలక్షన్ లో అవకాశం ఇవ్వాలి తంలో కొర్విచెడ్ గ్రామంలో కలిసి ఉన్నాం తర్వాత కొర్విచెడ్ గని గ్రామం ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ గ్రామ పంచాయతీలో సుమారు 65% బీసీల జనాభా ఉన్నారు35% ఎస్టి జనాభా ఉంది, గత స్థానిక ఎలక్షన్లో బీసీలకు వార్డ్ మెంబర్ కానీ సర్పంచ్ గాని ఎలక్షన్లో రిజర్వేషన్ దక్కలేదని, గ్రామంలో 1200 ఓటర్లు ఉన్నారు కాబట్టి దీనిపై సమగ్ర విచారణ చేసి కలెక్టర్లకు నివేదిక పంపి ఇప్పుడు వచ్చే స్థానిక ఎలక్షన్లో బిసి రిజర్వేషన్ కల్పించగలరని కొర్విచెడ్ గని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, వడ్డే తిరుపతి, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ రైసును తక్షణమే పూర్తిగా అందజేయాలి

## - మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** యాసంగి 2024-25 సీజన్కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం తన చాంబర్లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి సమయానికి అందజేయాలని సూచించారు. అదేవిధంగా మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్యాడి ఇవ్వడానికి వీలు లేదని, తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, గ్యాప్ ఎక్కడ కూడా లేకుండా చూడాలన్నారు. ఎఫ్సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్థల కొరత ఉండకుండా గోదామును ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు ఎఫ్సీఐ చర్యలు తీసుకోవాలని, అలాగే బియ్యం నిల్వ తో పాటు రవాణా సులభతరం చేసేందుకు రైల్వే వ్యాగన్ ల కేటాయింపు పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుమతుల కోసం జిల్లా సర్వే రిపోర్ట్ అందివ్వాలి

## - సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** జిల్లా సర్వే నివేదిక రిపోర్ట్ సంబంధిత శాఖ ల సమన్వయంతో తయారు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సంబంధింత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో చిన్న తరహ ఖనిజాలు, ఇసుక పర్యావరణ అనుమతి ఇవ్వటం కోసము సుప్రీం కోర్ట్ ఆర్డర్స్ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ కేంద్ర అటవీ శాఖ వాతావరణమంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతులు ఇచ్చే ముందు జిల్లా సర్వే నివేదికనుసమర్పించాలని తెలిపారన్నారు. ఈ జిల్లా సర్వే నివేదికను ఆదారంగా చేసుకొని స్టేట్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ వారు పర్యావరణ అనుమతులను జారి చేస్తారని తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోపు సమర్పించాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా సర్వే నివేదికను రాష్ట్ర కాలుష్య మండలికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా మైనింగ్ శాఖ ఏ. డీ. సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్ ఇ సీతారం,. ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్, గ్రౌండ్ వాటర్ రవి, టి జి ఏం డి సి శ్రీకాంత్ ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ వెంకటేశ్వర్లు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ జన్మదినం సందర్భంగా దేవాలయంలో స్వచ్ఛభారత్

**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రెండవ రోజు ఈ వివిధ సేవా కార్యక్రమంలో భాగంగా రసూల్ పూర్ హనుమాన్ దేవాలయంలో స్వచ్ఛభారత్ బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు దేవాలయం ఆవరణంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు ఆలయం చెత్త చెదరాన్ని తొలగించి తొలగించి చీపిరి కట్టలతో శుభ్రపరచడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వేతనాలు చెల్లించడం గుడి ఆవరణ ప్రాంతాలలో శుభ్రంగా ఉంచేందుకు ఏర్పాటు చేయాలని కోరారు బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు నాయకులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం లభిస్తుందని అన్నారు యలాల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల శివకుమార్ మాట్లాడుతూ ఎంపీ నిధులతో యారాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కారం చేసేందుకు ఎంపీ నిధుల తో బోర్లను వేయడం జరుగుతుందని అన్నారు నిన్న బుధవారం యాలాల గ్రామంలో ఒక బోరు వేయగా గురువారం మరొక బోరు గ్రామంలో వేస్తున్నామని చెప్పడం జరిగింది మరొక మూడు గ్రామాలకు బోర్లను వేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాములు నాయక్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడుసాయి రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# కొత్త పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు





**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** శిథిలావ్యవస్థకు చేరిన పాత పాఠశాల భవనాన్ని తొలగించి కొత్త పాఠశాల భవనం నిర్మించుటకు చర్యలు వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 102 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాతవి నాలుగు గదులు శిథిలా వ్యవస్థ పెచ్చులు విడిపోయి ఎప్పుడు కులుతుందో అని భయంతో ఉపాధ్యాయులు విద్యార్థులను బయట వరండా లోపల కూర్చోబెడుతున్నారు. గతంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో ఇట్టి గదులకు నిధులు మంజూరయ్యాయి కానీ పనులు ప్రారంభించలేకపోయారు. ఇట్టి విషయంపై బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి తెలపడంతో గురువారం రోజు ఏఈ యశ్వంత్ జీవన్గి పాఠశాలకు పంపించడం జరిగింది గదులను పరిశీలించి వీటిని డిస్మెంటల్ చేసి నూతనభవనాలు ఏర్పాటు చేసుకోవాలని వాటికి మొత్తం మెజర్మెంట్ తీసుకొని ప్రపోజల్ ఫైల్ పై అధికారులకు నివేదిక పంపించి నూతన భవనాలు మంజు రాయటట్లు చూస్తామని అన్నారు. ఈ సందర్భంలో ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ శిథిలావ్యవస్థలో చేరిన పాఠశాల భవనాలను తొలగించి త్వరగా నూతన పాఠశాల భవనాలను మంజూరు అయ్యేటట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. జీవన్గి గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు అయినది ఇట్టి భవనం మైనార్టీ కాలనీలో స్థలాన్ని పరిశీలించడం జరిగింది వెంటనే శంకుస్థాపన చేస్తామని పేర్కొన్నారు. మా గ్రామానికి అభివృద్ధి చేసుకోవడానికి సిసి రోడ్స్, మురుగు కాలువలకు, పర్మిషన్ రోడ్ల, అనేక నిధులు ఇవ్వడం జరిగింది, కాబట్టి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామ తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు అని ఏఎంసీ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ యశ్వంత్ మాజీ సర్పంచ్ రాములు, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, దేశ్ముఖ్ సంగారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** పేకాట ఆడుతున్న ముగ్గురుని అరెస్ట్ చేసిన సంఘటన ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం తేదీ: 18 నాడు, మధ్యాహ్నం సుమారు 03 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న బషీరాబాద్ పోలీస్ వారికి మైల్వార్ గ్రామంలో డబ్బులు పెట్టీ పేకాట ఆడుతున్నారు అనే నమ్మదగిన సమాచారం రావడంతో, వెంటనే పోలీస్ సిబ్బంది మైల్వార్ గ్రామానికి చెందిన బక్కప్ప ఇంటి వద్దకు వెళ్లగా, అక్కడ అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు 1) బక్కప్ప తండ్రి గాలప్ప, 2)కందెనల్లి యాదయ్య తండ్రి సాయప్ప, 3) గుండెపల్లి అశోక్, తండ్రి చంద్రప్ప లు కలిసి బక్కప్ప ఇంటి ముందు గల ఖాళీ స్థలములో డబ్బులు పెట్టీ మూడు ముక్కలాట ఆడుతుండగా, పోలీస్ వారు వాళ్ళని పట్టుకుని, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి డబ్బులను మరియు కార్డ్స్ నీ స్వాధీనం చేసుకుని, వారిని బషీరాబాద్ పోలీస్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నుమాన్ తెలిపారు.

# 69వ ఎస్ జి ఎఫ్ పరిగి జోనల్ లెవెల్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** :పరిగి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ నెం. 1 పాఠశాలలో 69 వ ఎస్ జి ఎఫ్ పరిగి జోనల్ లెవెల్ యు/14 అలాగే యు/17 బాల, బాలికల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను పరిచయం చేసుకొని వారితో కలిసి కబడ్డీ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, శారీరక ఆరోగ్యం పెంపొందుతాయని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రగతి సాధించేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.